

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 11, నవంబర్ 2026

మానవత్వపు చిరునామా
భాగం రాకేష్

వనం నాగయ్య, కెరటం న్యూస్



ఆయన సేవలు ఎల్లలు ఎరుగ నివి.. ఎక్కడో ఖాండాంతరాల అవతల అమెరికా రాజ్యం లో శీతల గదుల్లో నిత్యం కంప్యూటర్లతో కుస్తీపడుతూ.. తన విధుల్లో ఎంతో బిజీగా ఉండే తాను ఎంత ఎత్తుకు ఎదిగినా తను పుట్టి పెరిగిన ప్రాంతంపై మమకారం ఎన్నటికీ తరిగి పోనిదనీ, పుట్టిన ఊరు కన్నతల్లితో సమానమని భావించే ఆయన తను సంపాదిం చిన దాంట్లో ప్రతీ సారీ ఏదో ఒక సాయం చేస్తూ పేదలకూ, పల్లెల ప్రజలకు అండగా నిలుస్తూ ఆయా గ్రామాల ప్రజల ఆశీస్సులు అందుకుం టున్నారు. మనిషై పుట్టిన వాడు కారాదు మట్టిబొమ్మ.. పట్టుదలే ఉంటే కాగలడు మరో బ్రహ్మ అనే సినీ గీతంలోని ప్రతీ అక్షరం తన ఎదుగుదలతో నిరూపించిన ఆ యువకుడే ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన భాగం రాకేష్. భాగం పౌండేషన్ అనే సంస్థను స్థాపించి మానవత్వా నికి చిరునామాగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ రాకేష్ తాజాగా మరో విలువైన సేవా కార్యక్రమా నికి శ్రీకారం చుట్టి అందరిచేత ప్రశంసలు అందుకుం టున్నారు. ఇందుకు సంబంధిం చిన వివ రాలు ఇలా ఉన్నాయి.. సేవా కార్యక్రమాలతో గ్రామా భివృద్ధికి తోడ్పడట మే కాకుండా, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, లక్ష్యసాధన పట్ల పట్టుదల పెంపొందించేందుకు ఎన్నారై యువకుడు భాగం రాకేష్ ముందడుగు వేశారు. మండ ల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామాని కి చెందిన ఆయన, భాగం సేవా ఫౌండేష న్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా చింతకాని మండలం చిన్నమం డల గ్రామ పంచాయతీకి రూ.15 వేల విలువైన వీధిలైట్లను అందజేశారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి పదో తర గతి విద్యా ర్థు లతో మమేకమయ్యారు. ప్రేరణ కలిగే అంశాలను చెబుతూ విద్యార్థులను చైతన్య పరిచారు. క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో 500 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5 వేల నగదు బహుమతి అందజేస్తా నన్నారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదివి ఉన్నత ఫలితాలు సాధిం చాలని ప్రోత్సహించారు. ఈ సందర్భం గా గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భాగం రాకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి అవసరమైన వీధిలైట్లు అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రోత్సాహక బహుమతు లు ప్రకటించడం అభినందనీ యమన్నారు. యువకుడైనప్పటికీ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, భాగం పాపారావు, గుండ్ల రాంబాబు, ఉపాధ్యాయ సిబ్బంది పలువురు గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





కొత్త పింఛన్ల మంజూరుపై
డీసీసీ ఛీఫ్ హర్షం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 4.29 లక్షల మందికి పింఛన్లు మంజూరురాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లను మంజూరు చేయడంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళ వారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ఆరు గ్యారంటీలో భాగంగా వికలాంగులు, ఒంటరి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా 4.29 లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేయించి నందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.గత ప్రభుత్వం ధనిక తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని, ప్రభుత్వ ఉద్యోగులకు 7వ, 10వ తేదీల్లో జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేదని ఆయన గుర్తుచేశారు. ఆ పరిస్థితిని అధిగమించి, 2024 జనవరి 1 నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీనే జీతాలు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 5వ తేదీన, సంక్షేమ ఉద్యోగులకు 10వ తేదీన జీతాలు ఇస్తూ, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఈ 34 నెల్లో రూ. 2 లక్షల కోట్లకు పైగా చెల్లించి, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.బడుగు, బలహీన, అన్ని వర్గాల ప్రజాక్షేమాన్ని కోరే కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు.

కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

సత్తుపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి

సత్తుపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. సత్తుపల్లి పట్టణం: 27 మంది లబ్ధిదారులకు రూ.27,03,132 విలువైన చెక్కులు. సత్తుపల్లి మండలం: 36 మంది లబ్ధిదారులకు రూ.36,04,176 విలువైన చెక్కులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ఆవశ్యకతను వివరించారు. మహిళల సంక్షేమం, ఆర్థిక భరోసా కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. మహిళలకు అండగా నిలుస్తూ, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ చైర్మన్ రిహన్ కమల్ పాషా, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

